క్లుప్తంగా

నేడు మహదేవపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వం

ఉండి: మహదేవపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు ఆదివారం తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

నేడు ఉండిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండిలోని మూడో సచివాలయ పరిధిలో సోమవారం ఉదయం 9.30 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు ఆదివారం తెలిపారు.

విద్యార్థులకు పోటీలు



విద్యార్థులకు పుస్తక పఠనం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా ఆదివారం విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించామని లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏపీజే అబ్దుల్ కలాం ఇండియన్ స్పేస్‌కి ఎంతో కృషి చేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు పొందారన్నారు. అనంతరం విద్యార్థులకు నీతి కథలు, యోగా క్లాస్, పుస్తక పఠనం పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బీవీ రాజు జయంతి



రోగులకు మందులు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బీవీ రాజు 103వ జయంతి సందర్భంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎడ్యుకేషనల్ సొసైటీలోని బీవీరాజు విగ్రహానికి కళాశాలల డైరక్టర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సెంట్ మేరీస్ లెప్రసీ సెంటర్‌లో రోగులకు రూ.60 వేలు విలువైన మందులు, బియ్యం, పండ్లు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. 112 మంది లెప్రసీ రోగులకు పెన్షన్లు అందజేశారు. అదే విధంగా బీవీరాజు మున్సిపల్ పార్కు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

సాక్షి, భీమవరం: భీమవరం ఒకటో పట్టణానికి చెందిన పి.తాతారావు (38) మృతదేహాన్ని గొల్లపాలెం సమీపంలో ఆదివారం గుర్తించామని సీఐ జి.శ్రీనివాస్ చెప్పారు. ఈనెల 9న రాత్రి ఇంటికి రాకపోవడంతో మరునాడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా, తాతారావు కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. బైపాస్ రోడ్డులోని యనమదుర్రు వంతెన పక్కన అతని ద్విచక్రవాహనం గుర్తించామన్నారు. బహిర్భూమికి వెళ్లే సమయంలో కాలు జారి యనమదుర్రు కాలువలో పడిపోయి మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆర్టీసీ ఈయూ సమావేశం



మాట్లాడుతున్న దామోదరరావు

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం అనంతరం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలలో ప్రధానంగా 2020 నుంచి మూడేళ్ల లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు, 2020 జనవరి తరువాత చనిపోయిన, రిటైర్, వీఆర్ఎస్ తీసుకున్న, మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన వారి సెటిల్‌మెంట్లు సెప్టెంబర్‌లోగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. జిల్లా కార్యదర్శి అల్లం నారాయణ, జోనల్ నాయకులు ఎంఆర్‌పీ రాజు, భీమవరం డిపో కార్యదర్శులు చినిమిల్లి శ్రీనివాసరావు, కోశాధికారి డీఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

జేవీవీ జిల్లా మహాసభలు

సాక్షి, భీమవరం: జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ సమాజ ప్రగతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ దృక్పథంతో పనిచేయాలని కోరారు. డాక్టర్ చుండూరి సాయిబాబా, వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.ఎన్ రమేష్, డాక్టర్ ఎం.వీరాస్వామి, ఏకేవీ రామచంద్ర పాల్గొన్నారు.

బాలాత్రిపుర సుందరిగా అమ్మవార్ల దర్శనం

- ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- తొలిరోజు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మహాలక్ష్మిదేవి అలంకరణలో పంచారామక్షేత్రం పార్వతీదేవి



ప్రత్యేక అలంకరణలో శ్రీపద్మావతి అమ్మవారు



బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో శ్రీవిజయ కనకదుర్గ



కాళ్లకూరులో ఆదిలక్ష్మి అలంకరణలో అమ్మవారు



రాయలంలో విశేష అలంకరణలో కనకదుర్గమ్మ తల్లి



ఆకివీడులో బాలాత్రిపుర సుందరి రూపంలో పెద్దింటమ్మ

భీమవరం (ప్రకాశం చౌక్): దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవార్లు బాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీమావుళ్లమ్మ అమ్మవారికి గన్నాబత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలా త్రిపుర సుందరీదేవి అలంకరణ చేయించారు. పంచారామక్షేత్రంలో శ్రీపార్వతీదేవి అమ్మవారికి శ్రీమహాలక్ష్మీ అమ్మవారి అలంకరణ నిర్వహించారు. మెంటేవారితోటలో శ్రీవిజయకనకదుర్గ శ్రీచక్ర సహిత బాలాత్రిపురసుందరదేవి అమ్మవారికి వైఎస్సార్ సీపీ నాయకులు గ్రంధి రవితేజ ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా మహోత్సవాలు ప్రారంభించారు. త్యాగరాజు భవనంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకపరమేశ్వరీ అమ్మవారికి బాలాత్రిపుర సుందరీదేవి అలంకరణ నిర్వహించారు. జువ్వలపాలెం రోడ్డు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.

కాళ్లలో..

కాళ్ల: కాళ్లకూరులో శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీ లక్ష్మీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారి కలశ స్థాపన, శ్రీచక్ర అభిషేకం చేసి అమ్మవారిని మొదటి రోజు శ్రీఆదిలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఆకివీడులో..

ఆకివీడు: దసరా ఉత్సవాల తొలిరోజు అమ్మవార్లు ఆదివారం బాలాత్రిపుర సుందరీ అలంకరణలో దర్శనమిచ్చారు. పెద్దింటి ఆలయం, వనువులమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో శ్రీచక్రపూజ, కుంకుమార్చన, లలితా హోమం, పూజలను నిర్వహించారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్: శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం ఆలయాల్లో సామూహిక పసుపు, కుంకుమ, శని, విఘ్నేశ్వర, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మ అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాయలంలో తోట నాగు ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి దీక్షాపరులు ప్రత్యేక పూజలు చేశారు.

శృంగవృక్షంలో..

పాలకోడేరు: శృంగవృక్షంలో శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సవాలు ప్రారంభించారు. శ్రీకూర్మాల మధు మాధవి దంపతులు కలశ స్థాపన చేశారు.

మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో..

సాక్షి, భీమవరం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పట్టణంలోని మార్వాడి సమాజ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. నాయకులు కిషోర్ కుమార్, జైన్ యూత్ నాయకులు హహ్మక్ లాల్ జైన్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు రాజస్థానీ సంప్రదాయంలో అమ్మవారిని ఆరాధిస్తూ, ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, మార్వాడి సమాజ్ నాయకులు శాంతి లాల్, గేవర్ చంద్, రూపం, మానాలాల్ పాల్గొన్నారు.



మెంటేవారితోటలో ప్రారంభోత్సవ పూజలో పాల్గొన్న గ్రంధి రవితేజ



మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ప్రారంభించిన దృశ్యం



శృంగవృక్షంలో కలశస్థాపనలో పాల్గొన్న మహిళలు

విజయీభవ శోభాయాత్ర ప్రారంభం



శోభాయాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): బాలబాలికలు దుర్గమ్మ వేషధారణలతో, అమ్మవారి కలశాలు, గరగలతో జయజయధ్వానాలతో దసరా విజయీభవ శోభాయాత్ర దిగ్విజయంగా సాగింది. శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ దసరా విజయీభవ శోభాయాత్రను ప్రారంభించి మాట్లాడారు. ఇది ప్రాచీన సంప్రదాయమని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, చిన్నారులు జైభవ జై జై విజయీభవా అంటూ శోభాయాత్ర చేపట్టడం శుభ పరిణామమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దసరా విజయీభవ శోభాయాత్రతో శాంతి చేకూరుతుందన్నారు. సర్ సీవీ రామన్, బార్డోలి, పీఎస్ఎం, సంస్కార్ విద్యార్థులు అమ్మవారి వేషధారణతో శోభాయాత్ర సాగింది. అరసవల్లి సుబ్రమణ్యం, పద్మ, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్, చుక్కన శ్రీ, లోకంనాదం, ముత్యాల రామారావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి



పాలకోడేరు సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



పెద అమిరం సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

కాళ్ల: వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పెదఅమిరం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించగలుగుతున్నామని స్పష్టం చేశారు. కులమతాలు, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడం వలంటీర్ల వల్లే సాధ్యమైందన్నారు. రానున్న రోజుల్లో వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పార్టీకి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అయితేనే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందిస్తారనే అంశాన్ని ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. ప్రతి ఇంటి పైన వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని సూచనలు చేశారు. జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, మన్నే నాగరాజు మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ సేవలను కొనియాడారు. నియోజకవర్గంలో పీవీఎల్ నరసింహారాజు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లా సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు కొలుకులూరి ధర్మరాజు, పెదఅమిరం సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, నాయకులు వీరమల్లు బోసు, జవారి సత్యనారాయణ, కటారి లక్ష్మీపతిరాజు, వీరమల్లు గంగయ్య, ఎంపీటీసీ సభ్యులు చిన్నాపరపు రాంబాబు, జి.సత్యనారాయణ, ఆకివీడు ఏఎంసీ వైస్ చైర్మన్ ఆనందరావు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా పథకాల లబ్ధి

పాలకోడేరు: అర్హులకు ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందజేస్తున్న ఘనత వలంటీర్లదేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా పాలకోడేరులోని మార్కెట్ యార్డులో వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఆశ వమ్ము చేయకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేశారన్నారు. నూటికి 98 మందికి పథకాలు వలంటీర్ల వల్లనే సక్రమంగా అందుతున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారికి ఎంత మేరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరిందో వివరించి, మొత్తం సచివాలయం పరిధిలో ప్రభుత్వం ఏ పథకానికి ఎన్ని కోట్లు ఖర్చు పెట్టిందో వివరించాలన్నారు. రాత్రి నాయకులు అందరూ ఏదోక కూడలిలో బస చేయాలన్నారు. ఈ పథకాలను వివరించి జగనన్న ప్రభుత్వం వల్ల ఉపకారం జరిగితే ఓటు వేసి గెలిపించాలని కోరాలన్నారు. ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు, భూపతిరాజు వంశీకృష్ణంరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు కటిక శ్రీదేవి, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీతులసి, షోడదాశి నరేష్, బొక్కా రాంబాబు, గెడ్డం జోషి సూరిబాబు, చిల్లా అనూష పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ జగనే రావాలి

ఉండి: రాష్ట్రంలోని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్ళీ కావాల్సిందేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆదివారం సాయంత్రం ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు కార్యక్రమంపై పీవీఎల్ దిశానిర్దేశం చేశారు. పీవీఎల్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే అని అడుగుతుంటే ప్రతిపక్షాల అభిమానులే సమాధానమిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ఇంటింటికీ వెళుతుంటే ఒక్కో ఇంటికి రూ.4 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు లబ్ధిపొందారన్నారు. రాష్ట్రంలో ఇలా సంక్షేమ పాలన సాగాలన్నా, అన్ని సంక్షేమ పథకాలు సజావుగా ప్రజలకు అందాలన్నా తప్పకుండా రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని అన్నారు. కార్యక్రమ నియోజకవర్గ పరిశీలకుడు షేక్ జిలానీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే వైఎస్ జగన్ రాష్ట్రానికి కావాలన్నారు. జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గ, మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, సర్పంచ్ కమతం సౌజన్య, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, మండల వ్యవసాయ సలహాసంఘ అధ్యక్షుడు తాటిపట్టి పెదవీరప్ప, కరిమెరక మల్లిఖార్జున, కొండవేటి శివయ్య, కమతం బెనర్జీ, బడుగు బాలాజీ పాల్గొన్నారు.

జగనన్న కోసం ప్రచార రథ యాత్ర

పాలకోడేరు: జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటూ ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు 4,200 కిలోమీటర్ల మేర ప్రచార రథయాత్ర నిర్వహిస్తున్నామని వైఎస్సార్ సీపీ ప్రకాశం జిల్లా యువజన విభాగం నాయకులు షేక్ జిలాని బాషా చెప్పారు. ఆదివారం భీమవరం లోని కుముదవల్లి రోడ్డులో నిర్వహించిన వైఎస్సార్ సీపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న ఉన్నాడు.. జగనన్న ఉంటాడు అనే నినాదంతో పథకాలు వివరిస్తూ మరలా జగనన్నను అధికారంలోకి తెచ్చేందుకు తాను ప్రచారం చేపట్టినట్లు వివరించారు. అనంతరం జిలాని బాషాను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఘనంగా సత్కరించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు



మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కాళ్ల: జువ్వలపాలెం రాష్ట్రీయ రహదారి మరమ్మతుల పనులు వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం పెదఅమిరం పరిధిలో ప్రారంభించారు. రహదారిలో గోతులు పడటంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మరమ్మతులు చేపట్టారు. ఈ రహదారిలో పెదఅమిరం నుంచి ఏలురుపాడు వరకు మరమ్మతులు చేయనున్నట్లు జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు చెప్పారు. సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కోపల్లె, కాళ్ల సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు, సుంకర భోగేశ్వరారావు, పెనుమత్స దుర్గాప్రసాద్‌రాజు, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, సాగిరాజు హరి వర్మ, మన్నే నాగరాజు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంలో రాజు వేగేశ్న సహకారం భేష్



కలిగొట్లలో నూతన బ్రిడ్జ్ ప్రారంభోత్సవంలో పాల్గొని పరిశీలిస్తున్న పీవీఎల్

ఉండి: కలిగొట్లలో వెంకయ్య వయ్యేరుపై వంతెన నిర్మాణంలో వేగేశ్న అనంత కోటిరాజు (రాజు వేగేశ్న ఫౌండేషన్) సహకారం మరువలేనిదని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆదివారం అనంతకోటిరాజు చేతుల మీదుగా వంతెన ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు క్రొవ్విడి వెళ్ళి పొలాలు, ఆక్వా చెరువులు చూసుకునేందుకు చాలా ఇబ్బంది పడేవారని, ఇప్పుడు వంతెన నిర్మాణంతో ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. వంతెన నిర్మాణానికి రైతులు, స్థానిక ప్రజలు రూ.45 లక్షలు, అనంతకోటిరాజు రూ.25 లక్షలు సహకారంతో ఈ వంతెన నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఈ సందర్భంగా పీవీఎల్‌ను రైతులు సత్కరించారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వీవీ శివరామరాజు, సర్పంచ్ ఎం సూర్యనారాయణ, ఎంపీటీసీ యువరాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతలపాటి వెంకట్రాజు, చింతలపాటి రఘుపతిరాజు పాల్గొన్నారు.

ఘనంగా క్రీస్తు స్తుతి ఆరాధన

భీమవరం అర్బన్: కొవ్వాడ అన్నవరంలో పరిశుద్ధ క్రీస్తు దేవాలయం వార్షికోత్సవ స్తుతి ఆరాధనను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ శామ్యూయేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇతరులను ప్రేమించాలన్నారు. సండే స్కూల్ విద్యార్థులు ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలు చేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్‌లు తదితర విద్యా సామగ్రి అందజేశారు. పాస్టర్ ఆర్‌జే ప్రసాదరాజు, తాళ్లూరి ఆశీర్వాదం, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రావి భారతి పాల్గొన్నారు.

బాలోత్సవాలతో పిల్లల్లో చైతన్యం

సాక్షి, భీమవరం: పిల్లల్లో సృజనాత్మక నైపుణ్యాలను, చైతన్యాన్ని పెంచాలనే ధ్యేయంతో బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని చింతలపాటి బాపిరాజు స్మారక హైస్కూలులో బాలోత్సవ సన్నాహక సమావేశం రిటైర్డ్ డీఈఈఓ ప్రసాదరాజు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశంలో హేలాపురి బాలోత్సవ కార్యదర్శి జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ పిల్లల్లో చురుకుదనాన్ని, సృజనాత్మక నైపుణ్యాలను, ఉన్నతమైన ఆలోచనలను పెంపొందించడానికి ఈ బాలోత్సవాలు చక్కని వేదిక అని అన్నారు. అలాగే నవంబర్ 5న అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక నాయకుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన



చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని సమాఖ్య సభ్యులతో ఆదివారం నిర్వహించారు. చేతుల పరిశుభ్రం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. అనంతరం సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సీహెచ్ నాని బాబు, సీఓలు సంతోషమ్మ, జయకృష్ణ, సీఎల్ఆర్‌పీ పెద్దింట్లమ్మ పాల్గొన్నారు.

విద్యార్థిని జయశ్రీకి సత్కారం



జయశ్రీని సత్కరిస్తున్న నిశాంత్ వర్మ

సాక్షి, భీమవరం: ఇంగ్లిష్ పబ్లిక్ స్పీకింగ్‌లో మాస్టర్ ఆరేటర్ చాంపియన్‌షిప్ సీజన్-5లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్ఆర్‌కేఆర్ విద్యార్థిని ఆముదాలపల్లి జయశ్రీకి కళాశాల సెక్రటరీ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ రూ.10 వేల నగదు బహుమతిని ప్రకటించారు. ఆదివారం కళాశాల యాజమాన్యం తరఫున జయశ్రీని ఘనంగా సత్కరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు పాల్గొన్నారు.